# బాల్యం - నాటి చెల్లెలి జ్ఞాపకాలు

ఎస్. భవాని
[illegible] డిగ్రీ కళాశాల

**రచయిత పరిచయం**

రచయిత పేరు : పాలగుమ్మి పద్మరాజు
జననం : 1915 జూన్ 24.
జన్మస్థలం : పశ్చిమ గోదావరి జిల్లా, తిరుపతిపురం.

**రచనలు**

కథలు : పడవ ప్రయాణం, వానవచ్చిన రాత్రి, ఉద్యోగాలు, చిట్టితల్లి, బాల్యం, పొగమంచు, గాలివాన
నవలలు:బ్రతికిన కాలేజి, నల్లరేగడి, రామరాజ్యానికి రహదారి
నాటకాలు : శాంతి నివాసం, రక్త కన్నీరు.
కవితలు : పురిటి పాట, తమస్సు, మరణం

**పురస్కారాలు:**

"గాలివాన" కథకు 1952లో అంతర్జాతీయ కథల పోటీలో ద్వితీయ బహుమతి "నల్లరేగడి" నవలకు ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ బహుమతి లభించాయి.

ప్రతి వ్యక్తికి బాల్యంలో కొన్ని మధురమైన జ్ఞాపకాలు ఉంటాయి. వాటిలో కొన్ని తియ్యటి గుర్తులైతే, మరికొన్ని చెరగని ముద్రగా మిగిలిపోతాయి.మర్చిపోవాలనుకున్నా మర్చిపోలేనట్టుగా చాలా స్పష్టంగా గుర్తుండిపోతాయి. అలాంటివే పాలగుమ్మి పద్మరాజుగారి జ్ఞాపకాల్లోనూ ఉన్నాయి. వారి తాతగారి మరణం ఆయన జీవితంలో చెరగని ముద్ర. ఆయన అనుభవంలో నాటుకుపోయిన ఆ జ్ఞాపకంతో ఆయన మొదటి పద్య కవిత్వం చెప్పారు.ఆయన రచించిన కొన్ని కథల్లోనూ ఆ భావాలు చోటుచేసుకున్నాయి. అందుకు ఉదాహరణలు: బాల్యం, వియ్యన్న తాత మరణం, గాలివాన మొదలైనవి.

చిన్నతనంలో తోబుట్టువులతో ఆటలు, పాటలతో పాటు తిట్టుకోవడం, కొట్టుకోవడం కూడా సహజంగా ఉంటుంది. పెద్దయ్యాక వాటిని తలచుకుంటే తిరిగిరాని ఆ రోజులు ఎంతో తియ్యగా అనిపిస్తాయి.పాలగుమ్మి పద్మరాజు రచించిన బాల్యంకథలో రాముడు తన ఐదేళ్ళ చిట్టి చెల్లెలు ఎంత కొట్టినా తిరిగి ఆమెను ఎప్పుడూకొట్టేవాడు కాదు. ఎందుకో సరళ అంటే రాముడికి అంత అపారమైన ప్రేమ. వారిది రక్త సంబంధం అని కూడా తెలియని వయస్సు అతనిది.

బడికి వెళ్ళేటప్పుడు, ఆటలకు వెళ్ళేటపుడు కూడా చెల్లెలిని తీసుకెళ్ళడంలో ఎంతో ఆనందం ఉండేది. ఆ ఆటలే అతనికి తియ్యటి గుర్తులు. కానీ కొన్ని రోజులకి సరళ మంచం ఎక్కడంతో రాముడికి ఆడుకునే ఆటలు కూడా ఆనందం లేకుండా పోయాయి.

చెల్లెలితో ఆడుకోవాలి, ఇద్దరం కలిసి బడికి వెళ్ళాలి అనే తపనతో చెల్లెలి కోసం ఏ పని చెప్పినా వెంటనే చేసేవాడు. చెల్లెలి కోసం మందులు తేవడం, ఆమె కోసం తాను మందులు వేసుకోవడం లాంటివి చేసేవాడు. తాను మందులు వేసుకోవడం చూసి చెల్లెలు కూడా మందులు వేసుకుంటుందని, దానితో జ్వరం తగ్గిపోయి తనతో ఆడుకుంటుందని అనుకున్నాడు. అన్నయ్య మందు వేసుకోవడంతో సరళ ఏడుపు మానింది. కానీ మిరియాల రసం గొంతులోకి వెళ్ళగానే ఉక్కిరిబిక్కిరయి, ఎదురుగా కూర్చున్న రాముడు ముఖం మీద ఉమ్మింది. తల్లి సరళని కొట్టి లోపలికి వెళ్ళిపోయింది.

సరళ ఎక్కువగా ఏడుస్తుంటే రాముడు సరళని సముదాయించేవాడు. ఆమె ఏడుపు అతను చూడలేకపోయేవాడు. సరళ అతన్ని పట్టుకుని రక్కి, కరిచినా రాముడు మాత్రం చెల్లెలిపై అనురాగం చెరగనిచ్చేవాడు కాదు. చెల్లెలు చిన్నదని, తాను పెద్దవాడినని అనుకుంటూ చెల్లెలిపై అంతులేని ప్రేమ కలిగి ఉండేవాడు.

కొమ్మవాలెఱితో గుణమ్మగ్రైకొన వచ్చి
కఠిన విద్రుమయము చేకట్లబడియె
గోమతి యధరంబుతో మొనల్పచరించి
యరుచిబింబ ఫలమ్ములవిసిపడియె
మృగనేత్ర పెదవితో సొగసుబూన గడంగి
కెంపునీరసము జెక్కించుకొనియె,
సతిమెదితో రసస్థితులు చూపిసుగంధ
నికలబంధూక మూరకయె విరిసె.
ఆనకనెఱిగొప్పుననే పూని గౌరీస
మాఖ్యమించ జనించనట్టి యార్య,
తన చాపలము చూపులనె చూపిసిరులెల్ల
కడ్రజల్ల వచ్చిన కమలపాణి,
తన పొండిమము నవ్వులనే యుండి గాంధర్వ
యవనికి దెచ్చిన హంసయాన,
తన యాదృశ్యేత్ నుడుమనె తాల్చి సొంగయై
మొనసినయతను సమ్మోహవిద్య

నరరాజ కన్యలును గి
న్నర రాజకుమారికలు, ఫణాధర విద్య
దరవణాధరశోణా
ధరలును నాతరుణి బోల్పదగరు నరేంద్రా

గిరికాదేవి ఈ విధంగా తోటి బాలికలతో, ఆట పాటలతో తేలియాడుతూ పెరుగుతుంది. తండ్రి అయిన కోలాహల పర్వ పుష్పరజను గుట్టలుగా పడివుండటం చేత గిరిక ఆ పుష్పాలతో బొమ్మరిళ్ళు కట్టుకుంటుంది. చెలికత్తెలతో వివిధ ర ఆటలతో మునిగి తేలుతూ వుంటుంది.

***